సాక్షి జగిత్యాల

శుక్రవారం । 15 । సెప్టెంబర్ । 2023



వీరజవాన్లకు నివాళి

జగిత్యాలటౌన్: ఉగ్రవాద దాడిలో వీరమరణం పొందిన సైనికులకు భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.



మట్టి గణపతుల తయారీ

జగిత్యాల : ప్రభుత్వ బాలికల జూనియర్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలు తయారు చేశారు.

గరిష్టం/కనిష్టం
28.0/24.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమవుతుంది. ఈదురుగాలులు వీస్తాయి. జిల్లాలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

చింతలపేటకు 'స్వచ్ఛ' అవార్డు



అవార్డు అందుకుంటున్న అధికారులు

మెట్‌పల్లిరూరల్: చింతలపేట గ్రామ పంచాయతీకి రాష్ట్రస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు దక్కింది. ఓడీఎఫ్ ప్లస్ కేటగిరీలో రెండు వేల లోపు జనాభా గల మోడల్ గ్రామంగా తీర్చిదిద్దినందుకు ఈ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థ(టీఎస్‌ఐఆర్‌డీ) కార్యాలయంలో గురువారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నుంచి పంచాయతీ అధికారులు పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో దేవరాజ్, డీఆర్డీవో నరేశ్, ఎంపీడీవో భీమేశ్, ఎంపీవో మహేశ్వర్, నాయకుడు సుదర్శన్ పాల్గొన్నారు.

రాఘవపట్నం పంచాయతీకి..



పురస్కారం అందుకుంటున్న సర్పంచ్

గొల్లపల్లి(ధర్మపురి): రాఘవపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ రాఘం శంకరయ్య స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరుల నుంచి అందుకున్నారు.

వైద్యసేవలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

మల్యాల(చొప్పదండి): వైద్యసేవలు అందించడంతోపాటు అందుబాటులో ఉన్నవైద్య సేవలు, అంటువ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, ముందు జాగ్రత్తలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా డెప్యూటీ డీఎంహెచ్‌వో ఎస్.శ్రీనివాస్ సూచించారు. నూకపల్లి హెల్త్, వెల్‌నెస్ సెంటర్‌ను మిడ్‌లేవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆరోగ్య సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల సర్వే టీం రానున్న నేపథ్యంలో వైద్య సేవలు, పరీక్షలు, మందులు తదితర అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికడతాం



మాట్లాడుతున్న ఆర్డీవో మధు

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): గోదావరి నది నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికడతామని మెట్‌పల్లి ఆర్డీవో మధు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలిపారు. పోలీసులు, పంచాయతీ కార్యదర్శుల సాయంతో తనిఖీలు చేస్తూ కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణలో మైనింగ్ శాఖ అధికారులకు కూడా బాధ్యత ఉంటుందని రాతపూర్వకంగా తెలియజేస్తామని ఆయన చెప్పారు. అనంతరం ఓటరు జాబితాలో దివ్యాంగుల పేర్లు, పొరపాట్లు, సవరణలు, మృతుల వివరాలపై ఆయన ఆరా తీశారు. తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

'ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై చర్యలా?'

కోరుట్ల: స్థానిక మైనార్టీ గురుకులంలో ఇటీవల ఓ విద్యార్థిపై కొందరు విద్యార్థులు దాడి చేసిన ఘటనలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను బాధ్యులు చేసి చర్యలు తీసుకోవడం సరికాదని మైనార్టీ నాయకులు వసీం, నయీం నిరసన తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ, రెగ్యులర్ ఉద్యోగుల నిర్లక్ష్యం విషయంలో దెబ్బలు తిన్న విద్యార్థి తండ్రి రవూఫ్ ఫిర్యాదు చేసినా ప్రిన్సిపాల్, రెగ్యులర్ డ్యూటీ టీచర్లను వదిలేసి ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంలో మైనార్టీ గురుకులం అధికారుల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకుని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలని వారు కోరారు.



కోరుట్ల మండలం అయిలాపూర్‌లోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన ఈమె పేరు తమ్మెళ్ల గంగు(55). గంగుతోపాటు కుటుంబసభ్యులందరూ జ్వరాలతో బాధపడుతున్నారు. ఆమె మనుమడు(23) జ్వరంతో బాధపడుతూ 15రోజుల క్రితం చనిపోయాడు. ఇప్పటివరకు అందరికీ వైద్యఖర్చుల కోసం ఎంతతక్కువ అనుకున్నా రూ.60వేల – రూ.70వేల వరకు ఖర్చు వచ్చింది.



మాది మేడిపల్లి మండలం కమ్మరిపేట. నా పేరు కోటగిరి లింగం. మా అబ్బాయి నవనీత్(3). రెండు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నడు. జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేసిన. ఇప్పటి వరకు రూ.10వేల వరకు ఖర్చు వచ్చింది. ఇంకా ఆస్పత్రిలోనే ఉన్నం. ఊరిలో ఎక్కడ చూసినా నీటినిల్వలే కనిపిస్తున్నయి.. ఎక్కడ చూసినా దోమలే దర్శనమిస్తున్నయి.

మల్లాపూర్ మండలం రాఘవపేటలోని సూది లక్ష్మి(60), సూది సోనియా(25) డెంగీ బారినపడ్డారు. రెండురోజులుగా మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉంటున్నారు. వైద్యశాఖ, పంచాయతీ అధికారులు ఆలస్యంగా తేరుకుని గురువారం వారి ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఆయిల్ బాల్స్ వేయించారు.

నియంత్రణపై నిర్లక్ష్యం!

- గంబూషియా చేపల పెంపకంపై అధికార యంత్రాంగం అశ్రద్ధ
- రూ.500 వెచ్చించి కొనుగోలు చేయని వైనం
- అధికారుల పట్టింపులేని తనంతో మూల్యం చెల్లిస్తున్న ప్రజలు



కోరుట్ల మండలం అయిలాపూర్‌లో మురుగునీటి నిల్వలు

కోరుట్ల: ఓ చిన్నచేపపిల్ల ప్రాణాంతక డెంగీ కారక లార్వానే కాదు.. మలేరియాకు కారణమయ్యే దోమల ల్వారా అడ్రస్ లేకుండా చేస్తుంది.. దోమల ఉత్పత్తిని నియంత్రిస్తుంది.. ఈవిషయాన్ని కాస్త అవగాహన ఉన్న ఎవరిని అడిగినా ఇట్టే చెబుతారు.. కానీ మన అధికార యంత్రాంగం.. వాటి వినియోగంపై సరిగా దృష్టి పెట్టడంలేదు.. మత్స్యశాఖ అధికారులు ప్రత్యేకంగా పెంపకంపై శ్రద్ధ చూడంలేదు.. అయినా సరే.. జగిత్యాలలోని ప్రైవేట్ చేపలపెంపక కేంద్రాల్లో రూ.500 జాలర్లకు ఇస్తే చాలు.. పది ప్యాకెట్ల గంబూషియా చేపలు ఇస్తారు.. ఒక్కో ప్యాకెట్‌లో 300–400 చేపలు ఉంటాయి. కొంచెం కష్టపడి పారిశుధ్య సిబ్బందితో వీటిని మున్సిపాల్టీలు, పంచాయతీల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిలో వదిలితే చాలు.. డెంగీ, మలేరియా దోమల బెడద ఉండదు.

ముందు చూపేది?

- రోజుల తరబడి ఎడతెరిపి లేకుండా కురిసిన వానలు.. ఎక్కడ చూసినా నీటి నిల్వలు.. దోమలు అడ్డగోలుగా వృద్ధి చెందడానికి అనువైన వాతావరణం కల్పించాయి.
- వర్షాలతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముందు జాగ్రత్తగా నియంత్రణ చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం.. గంబూషియా చేపలు వదలడంపై శ్రద్ధ చూపడం లేదు.
- ఫలితంగా జిల్లాలోని ఐదు మున్సిపాల్టీలు, 380 గ్రామ పంచాయతీల్లో ఎక్కడ చూసినా ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిపోయి, డెంగీ లక్షణాలతో జ్వరాలు విజృంభిస్తున్నా.. మలేరియా, వైరల్ ఫీవర్స్‌తో జనం సతమతమవుతున్నా పట్టించుకోవడం లేదు.
- 15రోజులుగా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్న పేషెంట్లలో సగం మంది జ్వరాలతో ఇబ్బందులు పడుతూ ఉన్నారు.

మత్స్యశాఖలో నిల్..

అవసరాల దృష్టిలో ఉంచుకుని మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏటా గంబూషియా చేపలు పెంచేది. మున్సిపాల్టీలు, పంచాయతీ పాలక వర్గాలు డబ్బులు చెల్లించి వాటిని కొనుగోలు చేసి తెచ్చి నీటినిల్వల్లో వేసేవి. కానీ, ఈ ఏడాది ఎక్కడా గంబూషియా చేపలు పెంచిన దాఖలాలు కనిపించడం లేదు. జగిత్యాలలోని ఓ ప్రైవేట్ పెంపకం కేంద్రంలో గంబూషియా చేపలు ఉన్నా.. ఒకట్రెండుసార్లు మత్స్యశాఖ అధికారులను సంప్రదించి.. మున్సిపల్, పంచాయతీల పారిశుధ్య అధికారులు వాటిని తెప్పించడంపై దృష్టి పెట్టడం లేదు.

జనం జేబులు గుల్ల..



గంబూషియా చేపలు

- రూ.500 ఖర్చుచేసి గంబూషియా చేపలు తెప్పించడంపై అధికారులు పెద్దగా శ్రద్ధ చూపకపోవడంతో డెంగీ, మలేరియా జ్వరాలతో జనం జేబులు గుల్లవుతున్నాయి.
- ప్రతీరోజు జ్వరాలతో రక్తకణాల సంఖ్య తగ్గిపోతున్న క్రమంలో ప్లేట్‌లెట్స్ కోసం ఐదారుగురు ఫోన్లు చేస్తున్నారని కోరుట్ల –మెట్‌పల్లి బ్లడ్‌డోనర్స్ అసోషియేషన్ ప్రతినిధి ఉదయ్ చెప్పడం గమనార్హం.
- ప్లేట్‌లెట్స్ దాతలు లభిస్తున్నా.. వాటిని సేకరించడం కోసం రక్తనిధి కేంద్రాల్లో ఒక్కో పేషెంట్‌కు రూ.10 వేల వరకు ఖర్చు అవుతోంది.
- దీనికితోడు ప్రైవేట్ ఆస్పత్రుల్లో సెలైన్లు, మందులు, బెడ్స్, డాక్టర్ల ఫీజు, ఇతరత్రా ఖర్చు తడిసి మోపెడవుతోంది.
- సమయానుకూలంగా కేవలం అధికారులు చిన్నపాటి చర్యలు చేపట్టని ఫలితంగా ఈ దుస్థితి తలెత్తిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



గంబూషియా చేపలు లేవు

గంబూషియా చేపలు నీటి నిల్వల్లో వదలాలని గ్రామ పంచాయతీలకు రెండు నెలల క్రితం సూచించాం. కానీ అవి అందుబాటులో లేక సమస్యగా మారింది. భవిష్యత్‌లో జిల్లాలోని మూడుచోట్ల పాండ్‌లు ఏర్పాటు చేసి గంబూషియా చేపల పెంచడానికి ప్రణాళిక రూపొందిస్తున్నాం.
– దేవరాజ్, డీపీవో, జగిత్యాల

దొరకడం లేదు

గంబూషియా చేపలు అందుబాటులో లేవు. ఏటా వర్షాలు కురిసిన తర్వాత నిల్వనీటిలో వీటిని విడుదల చేసి దోమల ఉత్పత్తిని నియంత్రించే చర్యలు తీసుకునేవాళ్లం. ఈసారి మత్స్యశాఖ అధికారులు గంబూషియా చేపలు లేవని చెప్పారు. దీంతో చేపలు వేసే పరిస్థితిలేదు.
– గజానంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, కోరుట్ల మున్సిపాలిటీ

జ్వరం ఉంటే వైద్యపరీక్ష చేస్తాం



రసాయనాలు చల్లిస్తున్న వైద్యాధికారి శ్రీధర్

మల్లాపూర్(కోరుట్ల): జ్వర లక్షణాలు ఉన్నవారందరూ తప్పనిసరి రక్త పరీక్ష చేయించుకోవాలని డీఎంహెచ్‌వో శ్రీధర్ సూచించారు. గురువారం ఆయన రాఘవపేటను సందర్శించారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. డెంగీ నిర్ధారణ అయిన సూది లక్ష్మి, సోనియా ఇంటికి వెళ్లి వైద్యసిబ్బందితో దోమల నినివారణ మందు చల్లించారు. నీటినిల్వల్లో ఆయిల్‌బాల్ వేయించారు. మెట్‌పల్లిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన ఉంటే విషజ్వరాల నియంత్రణ సాధ్యమన్నారు. మలేరియా నియంత్రణ అసిస్టెంట్ అధికారి సత్యనారాయణ, సర్పంచ్ నత్తి లావణ్య, ఉపసర్పంచ్ ఎండీ అమినొద్దీన్, మండల వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రాంమోహన్, సబ్ యూనిట్ అధికారి మీర్జా విలయత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

'టెట్'కు ఏర్పాట్లు పూర్తి

- డీఈవో జగన్మోహన్‌రెడ్డి

జగిత్యాల: జిల్లాలో శుక్రవారం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఈవో జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టెట్ నిర్వహణకు నియామకమైన అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 11,342 మంది అభ్యర్థులు టెట్‌కు హాజరు కానున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పేపర్–1 నిర్వహించే పరీక్షకు 5,973 మంది హాజరవుతారన్నారు. వీరికి జగిత్యాల పట్టణంలోనే 25 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పేపర్–2 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని, 5,369 మంది అభ్యర్థులు హాజరవుతారని చెప్పారు. వీరికి జగిత్యాల పట్టణంలోనే 24 పరీక్ష కేంద్రాలు కేటాయించామన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 300 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాలకు 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 25 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 100 మంది హాల్ సూపరింటెండెంట్లు, ఆరుగురు రూట్ ఆఫీసర్లను నియమించామని వివరించారు. అభ్యర్థులు తమవెంట సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రావొద్దని సూచించారు. పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోండి



విద్యార్థులతో కలెక్టర్ యాస్మిన్‌బాషా, ఎస్పీ భాస్కర్

- కలెక్టర్ యాస్మిన్‌బాషా

జగిత్యాలరూరల్: జిల్లాలో పద్దెనిమిదేళ్ల వయసు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కలెక్టర్ యాస్మిన్‌బాషా సూచించారు. గురువారం జగిత్యాల విరూపాక్షి గార్డెన్స్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, తనతోపాటు మరో ముగ్గురి పేర్లను నమోదు చేయిస్తే ప్రశంసపత్రాలు అందజేస్తామన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పేరు నమోదు చేయించుకోవాలన్నారు. 1 అక్టోబరు 2023 నాటికి 18 ఏళ్లు నిండినవారు అర్హులన్నారు. అర్హత కలిగిన ప్రతీవిద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవడానికి అంబాసిడర్‌ను నియమించాలని సూచించారు. అర్హుల పేర్లు తప్పిపోకుండా చూసే బాధ్యత కళాశాల అధ్యాపకులపై ఉంటుందని తెలిపారు. తమ పేరు ఓటరు జాబితాలో సరిచూసుకోవాలని ఓటర్లకు సూచించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 30వేల మంది యువత పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉందని, ఇప్పటివరకు 15వేల మంది పేర్లు నమోదు చేశామని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, పలు ప్రాంతాల్లో యువత పేర్ల నమోదుకు ఈ నెల 19వ తేదీ వరకు గడువు ఉందని వివరించారు. ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ, ఓటుహక్కు వినియోగంపై పోలీసు శాఖ యువతకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువైందని, అవసరమైనప్పుడు వజ్రాయుధంలాంటి ఓటుహక్కును వినియోగించి, సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని ఎస్పీ కోరారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన స్వప్నిక, దర్శినిక, రాజేశ్వరిని కలెక్టర్, ఎస్పీలు సన్మానించారు. జిల్లా సంక్షేమాధికారి నరేశ్, సహాయ నోడల్ అధికారి శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ వెంకటస్వామి, ఆర్‌వో నారాయణ, ప్రిన్సిపాల్ అశోక్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి చేరుతున్నారు..



గ్రామస్తులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్



మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం నర్సింగాపూర్‌లోని 30మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచ్ సరోజన, ఎంపీటీసీ మహేశ్, నాయకులు మల్లారెడ్డి, గంగారెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, నరేశ్ పాల్గొన్నారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని వినాయక మండపాలకు విద్యుత్ కనెక్షన్లు ఉచితంగా అందించడానికి అవసరమైన మొత్తాన్ని చెల్లించినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు రూ.4.68 లక్షలు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డీఈ అపరేషన్స్ రాజిరెడ్డి, అధికారురి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

రాయికల్(జగిత్యాల): బీఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. కిష్టంపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంపీపీ లౌద్య సంధ్యారాణి, ఎంపీటీసీ జాన సారిక, నాయకులు చిలుక శ్రీనివాస్, రవి, సుమన్ పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో పూజలు

జగిత్యాలటౌన్: పోచమ్మతల్లి ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బల్దియా చైర్‌పర్సన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు బాబు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ పథకం

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల/కోరుట్లరూరల్: రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఏదో ఒకరూపంలో ప్రభుత్వ పథకం అందుతోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్‌హాల్‌లో గురువారం బీసీబంధు చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఇల్లులేని పేద కుటుంబాల కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ద్వారా రూ.3 లక్షల సాయం అందిస్తోందన్నారు. ఈ పథకం కోసం పట్టణంలో 1,038 దరఖాస్తులు వచ్చాయని, అందులో తొలివిడలో 443 మందిని ఎంపిక చేసి ప్రొసీడింగ్ పత్రాలను అందించామని తెలిపారు. బీసీబంధు 8 మందికి, మైనారిటీబంధు 11 మందికి అందించామని చెప్పారు. వివిధ గ్రామాల్లో 18 మందికి బీసీబంధు చెక్కులు అందించామని వివరించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, తహసీల్దార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. కాగా, యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికురాలు పతంగి ఈశ్వరి మూడు నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మరణించింది. ఆమె కుటుంబానికి కార్మిక శాఖ ద్వారా మంజూరైన రూ.6.30 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

మళ్లీ బీఆర్‌ఎస్‌దే అధికారం

మల్లాపూర్(కోరుట్ల): పట్టణ, గ్రామాల్లో ప్రజల స్పందన చూస్తుంటే రాష్ట్రంలో మళ్లీ అధికారం బీఆర్‌ఎస్ దేనని, వరుసగా మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు అన్నారు. రేగుంటలో సుమారు 100మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎంపీపీ కాటిపెల్లి సరోజన, తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గనవేణి మల్లేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

- కార్యకర్తలే పార్టీకి కొండంత అండ
- మంత్రి కొప్పుల ఈశ్వర్



ఈశ్వర్‌కు తిలకం దిద్దుతున్న మహిళలు

గొల్లపల్లి(ధర్మపురి): ఆరుసార్లు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపినందుకు ధర్మపురి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదిస్తే అంతకుమించిన అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆత్మకూర్, దమ్మన్నపేట, లక్ష్మీపూర్‌లో గురువారం ప్రజాఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సంఘ భవనాలు, వైకుంఠధామాలు నిర్మించామని, పల్లె ప్రకృతి వనాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని తెలిపారు. ఎంపీపీ నక్క శంకర్, జెడ్పీటీసీ జలేందర్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బొల్లం రమేశ్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, పీఏసీఎస్ చైర్మన్లు వెంకటమాధవరావు, రాజాసుమన్‌రావు, సర్పంచులు తిరుపతి, చంద్రయ్య, మల్లవ్వ, సత్తయ్య, ఎంపీటీసీ రవి పాల్గొన్నారు.

సంక్షేమంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి



వాసుదేవరెడ్డిని సన్మానిస్తున్న అర్చకులు, ఆలయ అధికారులు

- దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి

ధర్మపురి: సీఎం కేసీఆర్ ప్రజాసంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, దేశంలోనే అగ్రస్థానంలో నిలిచారని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి అన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన దివ్యాంగుల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం వాసుదేవారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక తొలి సీఎం కేసీఆర్ పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. గతంలో వికలాంగుల పరికరాలను 30శాతం రాయితీపై అందిస్తే.. సీఎం కేసీఆర్ వందశాతం సబ్సిడీ వర్తింజేస్తున్నారని చెప్పారు. వికలాంగుల సంక్షేమానికి ఇప్పటిదాకా రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారని, భవిష్యత్‌లో మరింత పెంచుతారని ఆయన పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ విజయం సాధిస్తారని చెప్పారు. ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన అన్నారు. అంతకుముందు ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామిని ఆయన దర్శించుకున్నారు. రేనోవేషన్ కమిటీ చైర్మన్ రామన్న ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, ఎఫ్ఆర్‌వో కొండయ్య, ఆర్పీడీ కమిటీ సభ్యుడు బండి సత్యం, నాయకులు విఠల్‌గౌడ్, రాజయ్య, శ్రీధర్, గంగయ్య, నాగేందర్, నరేశ్, నరేందర్, సీఐ రమణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మట్టి గణపతులను పూజిద్దాం

జగిత్యాల: పర్యావరణంతోపాటు, భక్తిభావం పెంపొందించేందు కోసం ప్రజలు మట్టి వి నాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ యాస్మిన్‌బాషా కోరారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రచార పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సంప్ర దాయబద్ధంగా మట్టి వినాయకులను పూజిం చాలన్నారు. ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఠాణాలో అంగన్‌వాడీల ఫిర్యాదు

పెగడపల్లి(జగిత్యాల): అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు కొందరు పగులగొట్టారని పేర్కొం టూ అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు జయ ప్రద ఆధ్వర్యంలో గురువారం ఏఎస్సై సత్త య్యకు ఫిర్యాదు చేశారు. నిందితులను గుర్తిం చి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జయప్రద మాట్లాడుతూ తమ సమ స్యలు పరిష్కారానికి చొరవ చూపాల్సిన ప్రభు త్వం దౌర్జన్యంగా తాళాలు పగులగొట్టించి కేం ద్రాలు నడిపించాలని చూస్తోందన్నారు.

ట్రాలీఆటోను ఢీకొన్న బస్సు

జగిత్యాలక్రైమ్: తిమ్మాపూర్ గ్రామ శివారుల్లో గురువారం ట్రాలీఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన డంతో ఒకరికి స్వల్పంగా గాయాలయ్యాయి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొడిపెల్లి శం కర్ ట్రాలీఆటోను తీసుకుని ఇంటికి వెళ్తు న్నాడు. గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ట్రాలీఆటోను ఢీకొం ది. ఆటో నడుపుతున్న శంకర్‌కు స్వల్ప గాయా లయ్యాయి. బస్సులోని ప్రయాణికులు సురక్షి తంగా ఉన్నారు.

వైద్యురాలికి గాయాలు

జగిత్యాలక్రైమ్: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గురువారం కారును లారీ ఢీ కొంది. ఈ ఘటనలో వైద్యురాలికి గాయాలయ్యాయి. గిత్యాల మెడికల్ కళాశాలలో సేవలు అం దిస్తున్న వైద్యురాలు.. కళాశాలకు వెళ్తుండగా.. కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. దీంతో కారు దెబ్బతినడంతోపాటు, కారులో ప్రయాణిస్తున్న వైద్యురాలికి స్వల్ప గాయాలయ్యాయి.

దుబాయి నుంచి వచ్చి.. భార్య ప్రియుడిని చంపి..

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువకుడి దారుణ హత్య
- లుక్‌ఔట్ నోటీస్ జారీ చేసిన పోలీసులు
- నిందితుల కోసం ముమ్మర గాలింపు
- మల్యాలలో విషాదం


పడిగెల నరేశ్(ఫైల్)


రోదిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు


హత్య జరిగిన తీరును డీఎస్పీకి వివరిస్తున్న సీఐ.

చందుర్తి(వేములవాడ): భార్యతో వివాహేతర సం బంధం నెరుపుతున్నాడని తెలుసుకున్న భర్త దుబాయి నుంచి యువకు డిని హత్య చేశాడు. ఈ సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాలలో సంచలనం సృష్టించింది. గ్రామస్తులు, చందుర్తి సీఐ కిరణ్‌కు మార్ తెలిపిన వివరాలు. మల్యాలకు చెందిన పడిగెల నరేశ్(27) అదే గ్రామానికి చెందిన వివాహిత(32)తో వివాహేతర సంబంధం కొన సాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసిన వివాహిత బావ కుమారుడు లక్ష్మణ్ దుబాయ్‌లో ఉంటున్న ఆమె భర్త మల్లేశంకు తెలిపాడు. ఈనెల 3వ తేదీన గల్ఫ్ నుంచి వచ్చిన మల్లేశం ఇంటికి రాకుండా ఎక్కడో తలదాచుకున్నాడు. నరేశ్‌ను చంపేందుకు అదును కోసం ఎదురుచూస్తు న్నాడు. బుధవారం రాత్రి నరేశ్ సదరు వివాహిత ఇంట్లోకి వెళ్లడం గమనించిన బావ కొడుకు లక్ష్మణ్ ఆమె భర్త మల్లేశంకు సమాచారం అందిం చాడు. మల్లేశం మాస్కులు ధరించి బైక్‌పై ఇంటికి చేరుకుని.. భార్యతో ఇంట్లో ఉన్న యువకుడిపై కత్తితో దాడి చేశాడు. మంచం పై నుంచి కింద పడ్డ నరేశ్‌పై పదే..పదే కత్తితో దాడి చేయగా తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెం టనే హత్యకు పాల్పడ్డ వ్యక్తి అక్కడి నుంచి పరార య్యాడు. హత్య విషయం తెలుసుకున్న చందుర్తి సీఐ కిరణ్‌కుమార, పలువురు ఎస్సైలు బుధ వారం అర్ధరాత్రి ఘటన స్థలానికి చేరుకుని, మృ తదేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు. మల్లేశం కోసం పరిసర ప్రాంతాల్లో గాలించారు. హత్య జరిగేందుకు మరో నలుగురు సహకరించారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరు కుని వివరాలు ఆరా తీశారు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ వివరించారు.

సాయంత్రం విందు...అర్ధరాత్రి హత్య

పడిగెల నరేశ్‌కు అదే గ్రామానికి చెందిన వివాహి తతో ఐదేళ్ల క్రితమే వివాహేతర సంబంధం ఏర్ప డింది. అదే సమయంలో వివాహిత కుటుంబ సభ్యులకు, యువకుడి మధ్య గొడవలు జరుగ డంతో నరేశ్ దుబాయి వెళ్లాడు. అక్కడే ఐదేళ్ల పాటు ఉన్నాడు. గత ఆగస్టు 29న ఇంటికొచ్చిన నరేశ్ తిరిగి సదరు వివాహితతో వివాహేతర సం బంధం కొనసాగించాడు. ఇది గమనించిన వివాహిత భర్త అన్నలతోపాటు వారి కుమారుడు ఈ విషయాన్ని గల్ఫ్‌లో ఉంటున్న మల్లేశంకు తెలిపారు. ఈనెల 3న దుబాయి నుంచి ఇం డియా వచ్చిన మల్లేశం బంధువుల ఇంట్లో తల దాచుకున్నాడు. ముందస్తు పథకం ప్రకారం వివాహిత కుటుంబ సభ్యులు బుధవారం యువ కుడి ఇంట్లోనే విందు చేసుకున్నారు. తర్వాత యథావిధిగా ఎవరి ఇంటికి వారు వెళ్లిపోయా రు.బంధువుల ఇంట్లో తలదాచుకున్న మల్లేశంను అదే సమయంలో స్వగ్రామానికి పిలిపించుకు న్నారు. ఇది తెలియని యువకుడు రాత్రి అం దరూ పడుకున్న సమయంలో వివాహిత వద్దకు వెళ్లాడు. గమనించిన లక్ష్మణ్ తన చిన్నాన్న మల్లే శంకు ఫోన్ చేయడంతో బైక్‌పై వచ్చి యువకు డిపై దాడి చేసి హత్యకు పాల్పడ్డాడు.

అనుమానితులను విచారిస్తున్న పోలీసులు

ఈ హత్యలో ప్రధాన నిందితుడిగా ఉన్న మల్లేశం పరారీకాగా.. అనుమానం ఉన్న ముగ్గురితోపాటు వివాహితను అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నట్లు తెలిసింది. హత్యకు సహకరించిన వారి వివరాలను కాల్‌డాటా ఆధారంగా సేకరిస్తు న్నట్లు సమాచారం. వారం క్రితమే హత్యకు పథకం రచించినట్లు తెలిసింది.

పోలీసుల లుక్‌ఔట్ నోటీసు

యువకుని హత్యలో ప్రధాన నిందితునిగా భావిస్తున్న మల్లేశ దుబాయి నుంచి ఈనెల 3న ఇండియాకు వచ్చాడు. హత్య చేసేందుకు ముం దుగానే తిరిగి దుబాయి వెళ్లేందుకు సిద్ధమై.. రాత్రి 11 గంటల ప్రాంతంలో హత్యచేసి ఎయిర్ పోర్టుకు అదే రాత్రి వెళ్లిపోయాడన్న ప్రచారంతో పోలీసులు లుక్‌ఔట్ నోటీస్ జారీ చేసినట్లు తెలిసింది.

మందులు లేక ఇబ్బందులు

- టెండర్ల ఆహ్వానంలో జాప్యం
- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో దుస్థితి


ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి జన రల్ ఆస్పత్రి కావడంతో పేషెంట్ల తాకిడి పెరుగు తోంది. నిత్యం 200 మందికి పైగా ఇన్‌పేషెంట్లు నమోదవుతున్నారు. వెయ్యి మందికిపైగా అవుట్‌పే షెంట్లు వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. మందుల కొరత వేధిస్తోంది. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ నుంచి జనరల్ ఆస్పత్రికి మందులు సరఫరా అవు తున్నాయి. కానీ, కొన్ని డాక్టర్లు రాసినవి లభించడం లేదు. దీంతో ఆస్పత్రి బడ్జెట్ వెచ్చించి టెండర్లు ఆహ్వానించి అవసరమైన మందులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లా కేంద్రం కాకముందు టెండర్లు పొందినవారే ఇప్పటికీ కొనసాగుతున్నారు. అయితే, మూడు నెలల క్రితం ఆ టెండర్లు రద్దు కొత్తవాటికి నోటిఫికేషన్ జారీచేశారు. కానీ ఇప్పటివ రకు ఆ ప్రక్రియ పూర్తిచేయడంలో ఆస్పత్రి బృందం నిర్లక్ష్యం చేస్తోంది.

కొత్త డాక్టర్లు.. కొత్త మందులు..

జనరల్ ఆస్పత్రిలో దాదాపు 73 మంది వివిధ విభాగాల డాక్టర్లు ఉన్నారు. వీరు కొత్త మందులు రాస్తున్నారు. వారు రాసేవి జిల్లాఆస్పత్రిలో చాలా తక్కువగా ఉన్నాయి. బయటి షాపుల్లోనే లభిస్తు న్నాయి. పేదలు బయట కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంది. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ నుంచి అన్ని మందులు రావని, కొన్ని టెండర్లు వేసి కొనుగోలు చేస్తున్నామని వైద్యాధికారులు తెలుపుతున్నారు.

ప్రక్రియ పూర్తయింది

మందుల కొనుగోలు కోసం పిలిచాం. నివేదికను కలెక్టర్‌కు పంపించాం. అప్రూవ్ కాగానే కొను గోలు చేసేలా చర్యలు తీసుకుంటాం. పేషెంట్లకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

– రాములు, ఆస్పత్రి సూపరింటెండెంట్

మంత్రిని కలిసిన బాపురెడ్డి


వినతిపత్రం ఇస్తున్న బాపురెడ్డి

కథలాపూర్(వేములవాడ): గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి గురువారం హైదరాబాద్‌లో కలిశారు. మండలంలో గిరిజనులు సాగు చేసుకుం టున్న పోడు భూములకు పట్టాలివ్వాలని వినతిప త్రం ఇచ్చారు. ఇప్పపెల్లి, పోతారం గిరిజన తండా లకు రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అంతకుముందు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అంద జేశారు. ఆయన వెంట ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ భూమయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు బాలు ఉన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీరించాలి

- తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య


మాట్లాడుతున్న దేవయ్య

జగిత్యాలటౌన్: సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగు లను రెగ్యులర్ చే యాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య డిమాండ్ చేశారు. తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో ఎస్ఎస్ఏ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యా లయం వద్ద గురువారం ధర్నా చేశారు. తపస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనం తరం దేవయ్య మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాలుపంచుకున్న ఉద్యోగులను రెగ్యు లర్ చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తల తోపాటు సర్వ శిక్షా అభియాన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి


తాటిపాముల సందీప్(ఫైల్)

రాయికల్(జగిత్యాల): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోప ధ్యాయుడు తాటిపాముల సం దీప్(59) గురువారం గుండె పోటుతో మృతిచెందారు. సం దీప్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈక్ర మంలో ఆపరేషన్ చేస్తుండగానే గుండెపోటుకు గురై మృతిచెందారు. మరో మూడు రోజుల్లో పీజీ హెచ్ ఎంగా ఆయనకు పదోన్నతి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సందీప్ మృతికి ఉపాధ్యా యులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ప్రభుత్వం నిరంకుశ ధోరణి వీడాలి

- అంగన్‌వాడీ సిబ్బంది డిమాండ్లు నెరవేర్చండి
- బీజేపీ నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి

జగిత్యాలటౌన్: ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడి అం గన్‌వాడీ, అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగుల డిమాం డ్లు నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ముదు గంటి రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో స్థానిక తహసీల్ చౌరస్తాలో చేపట్టిన సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అం దించడంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంద న్నారు. గర్భిణులు, చిన్నారులకు సకాలంలో పౌష్టి కాహారం అందిస్తున్న వారి న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులతోపాటు అం గన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

మల్లాపూర్(కోరుట్ల): ఒబులాపూర్ గ్రామానికి చెందిన బట్టు ఉమామహేశ్వ రి (32) బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఉమామహేశ్వరికి నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన వేణు గోపాల్‌గౌడ్‌తో 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. భర్తతో మనస్పర్థలు రావడంతో 5 ఏళ్లుగా పుట్టింటిలోనే తల్లిదండ్రుల తో కలిసి ఉంటోంది. రెండు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఈక్ర మంలో మానసికంగా కుంగిపోయింది. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి గుండు భూమాగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

కలిసికట్టుగా పనిచేయండి

- కాంగ్రెస్ పార్లమెంటరీ పరిశీలకుడు నాగరాజు
- సమావేశం చివరలో వాగ్వాదం


మాట్లాడుతున్న పరిశీలకుడు నాగరాజు

కోరుట్ల: పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేసి కాంగ్రెస్‌ను గెలిపిం చాలని నిజామాబాద్ పార్లమెంటరీ పార్టీ పరిశీలకుడు, కర్ణాటకలోని సిరిగుప్ప ఎమ్మెల్యే బీఎం నాగరాజు కోరారు. గురువారం స్థానిక ముక్కాస్ కన్వెన్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మన్‌కుమార్ అధ్యక్షతన కోరుట్ల సెగ్మెంట్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పేదల కలలు నెరవేర్చడం లో కాంగ్రెస్ ఎప్పుడూ ముందు ఉందన్నారు. ఈనెల 17న తుక్కుగూడలో జ రిగే సోనియా సభను విజయవంతం చేయడానికి పార్టీ వర్గాలు సహకరించా లని కోరారు. డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, పనిచే సే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు జువ్వాడి నర్సి ంగరావు, కొమిరెడ్డి కరంచంద్, కల్వకుంట్ల సుజిత్‌రావు, రుద్ర శ్రీనివాస్, కాటి పెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్‌గౌడ్, తిరుమల గంగాధర్, ఎండీ షాకీర్, రుద్ర శంకర్ మాట్లాడుతూ, సోనియా సభ విజయవంతానికి కృషి చేస్తామ న్నారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, కోరుట్ల, మెట్‌పల్లి, మ ల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చివరలో రసాభాస..

కార్యకర్తల సమావేశం ముగిసే సమయంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా కా ర్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, పార్టీలో ఇన్నాళ్లు వర్గపోరు ఉన్నా.. ఎవరువ చ్చి సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేయలేదన్నారు. ఇప్పుడు సోనియాసభ ఉండటంతో అందరితో కలిపి సమావేశం పెట్టారని పరోక్షంగా జిల్లా అధ్యక్షు డు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను తప్పుపట్టే రీతిలో మాట్లాడారు. దీంతో సభలో రసాభాస నెలకొంది. అక్బర్ నుంచి మైక్ లాక్కునే ప్రయత్నం చేయగా సుజిత్ రావు వర్గీయులు అడ్డుకున్నారు. ఆ వెంటనే నర్సింగరావు వర్గీయులు వాగ్వా దానికి దిగారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పరిశీలకుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

రామ్‌లు కుటుంబానికి పరామర్శ

మెట్‌పల్లి: ఏఐసీసీ పరిశీలకుడు నాగరాజు మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్ చిత్రపటం వద్ద నివాళుర్పించారు. ఆయన కుమారులు కొమొరెడ్డి కరం, విజయ్‌ఆజాద్‌ను పరామర్శించారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట గ్రామానికి చెందిన సింహరాజు సుజాతను చంపుతానని బెదిరించిన కుంబోజు ఆంజనే యులుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. రఘు రాములకోటకు చెందిన సుజాత భర్త దుబాయ్ వెళ్లాడు. కొడుకుతో కలిసి ఆమె గ్రామంలోనే నివాసం ఉంటోంది. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన కుంబోజు ఆంజనేయులు బుధవారం రాత్రి సుజాత ఇం టికి వచ్చి ఇంట్లోని సామగ్రి బయటపడేశాడు. దుర్భాషలాడాడు. చంపివేస్తా నని బెదిరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై..

జగిత్యాలక్రైం: జగిత్యాలరూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి టీఆర్‌నగర్ గ్రామానికి చెందిన కట్ట లక్ష్మణ్‌ను కులం పేరుతో దూషించిన అదే గ్రామానికి చెందిన పాలకుర్తి రాజేందర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ తెలిపారు. టీఆర్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్‌ను గురువారం రాజేందర్ గ్రామంలో కులం పేరుతో దూషించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై వివరించారు.

కారు ఢీకొని చీలిన తొడ.. పరిస్థితి విషమం


- ఆటో ముందు సీట్లో ఉండి.. కాలు బయటపెట్టి..


గాయపడ్డ సురేశ్

కోరుట్లరూరల్ : ఒకచిన్న పొరపాటు ఎంతటి విపత్కర పరిస్థితులకు దారితీస్తుందన్న అంశానికి నిలువెత్తు నిద ర్శనమే పట్టణ శివారు రైల్వేబ్రిడ్జి వద్ద గురువారం జరిగిన ప్రమాదం నిదర్శనంగా నిలుస్తోంది. అయి లాపూర్ గ్రామానికి చెందిన దువ్వ శంకర్(47), దువ్వ సురేశ్(45), దువ్వ జలపతి(45) ఆటో నడుపుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నారు. గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో దువ్వ సురేశ్ తన అన్న శంకర్ ఆటోలో కోరుట్ల నుంచి అయిలాపూర్ ప్రయాణికులను తీసుకెళ్తున్నాడు. ఈక్రమంలో అదేఆటో లో ముందు సీట్లో అన్న పక్కనే కూర్చున్నాడు. ఆటోముందు సీట్లో కూర్చున్న దువ్వ సురేశ్ ఏమరుపాటుగా ఆటోనుంచి కాలు బయట ఉంచాడు. అదే సమ యంలో ఎదురుగా వేగంగా వస్తున్న ఆల్టో కారు దువ్వ సురేశ్ కాలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేశ్ కుడి తొడభాగం వరకు చీలిపోయింది. ఆటోలోని ప్రయాణికులెవరికీ గాయాలు కాలేదు. అదే సమయంలో కోరుట్ల నుంచి రేగుంటకు వెళ్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు.. అం బులెన్స్ ద్వారా సురేశ్‌ను కోరుట్ల ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స తర్వాత హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు తెలిసింది. సురేశ్‌కు భార్య సుమలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధితుడి అన్న శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ తెలిపారు.

మహేందర్‌కు ఆర్థికసాయం

సాక్షి ఎఫెక్ట్


సాయం అందిస్తున్న గ్రామస్తులు

రాయికల్(జగిత్యాల): రామాజీపేట కు చెందిన మెడి సిన్ విద్యార్థి మ హేందర్ డాక్టర్ కోర్సు పూర్తి చేసేం దుకు అబుదాబీలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అనుబంధ మిత్రులు ముందుకు వచ్చారు. రూ.47,200 అందించడంతోపాటు మెడిసిన్ పూర్తఅయ్యేంత వరకూ ఏటా సాయం చేస్తామన్నారు. ×డాక్టర్ కోర్సు పూర్తిచేయాలనుంది₹ శీర్షికన ×సాక్షి ₹లో ఈనెల 12న ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. వారితోపాటు జగిత్యాలకు చెందిన డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి రూ.10,000, సర్పంచ్ బెజ్జం కి రమాదేవి-మోహన్ రూ. 5,000, రాయికల్ సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి రూ.5000, విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ రూ.5,000, ఇటిక్యాలకు చెందిన సామల్ల వేణు రూ.2,000, బోలిశెట్టి నారాయణ రూ.2,000, వెంటర్నరీ అసిస్టెంట్ రమణ రూ.1,000 అందజే శారు. మహేందర్ తల్లిదండ్రులు ×సాక్షి₹కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ హరీశ్‌రావు, ఎంపీటీసీ ఆకుల మహేశ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బేతి మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవియాదవ్, నాయకులు సుధీర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, కోల రాజు, కోల శంకర్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధం కుదరడం లేదని ఆత్మహత్య

జగిత్యాలక్రైమ్: పొలాసకు చెందిన ఎండీ అజ్మాన్(26) గురువారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అజ్మాన్ కాలంగా పెళ్లి సంబంధాలు చూ స్తున్నా.. సంబంధాలు కుదరకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈక్ర మంలో చేదబావికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి నజీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సధకార్ తెలిపారు. కాగా, ప్రభుత్వ ఆస్పత్రిలో అజ్మన్ మృతదేహాన్ని ఎమ్మెల్యే సం జయ్‌కుమార్ సందర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కిషన్‌రెడ్డి అరెస్ట్‌పై నిరసన

జగిత్యాలటౌన్: నిరుద్యోగ సమస్యపై 24గంటల ఉపవాస దీక్షలో ఉన్న కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో బీజేపీ అధికారంలోకి రావడాన్ని అడ్డుకోలేరన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.